


T/TG/2025/1001/6866/1155

# తెలుగు కె న్యూస్

తెలంగాణ | డిజిటల్ తెలుగు దినపత్రిక | ఆంధ్రప్రదేశ్

సంపుటి:00 సంచిక:00 శనివారం 24-10-2026 పేజీలు:04 వెల:02

## సమయానికి రాని వైద్యులు

## పట్టింపు లేని స్థానిక నాయకులు



మందమర్రి కే న్యూస్ టౌన్ రిపోర్టర్. కోలు గురి విజయ్ కుమార్ అక్టోబర్ 23-10-2026 శుక్రవారం. మందమర్రి పట్టణం ది గ్రేట్ చెన్నూరు నియోజకవర్గం లో మండల కేంద్రం విద్య వైద్య వ్యాపార అవసరాల నిమిత్తం రెండు మూడు మండలాల ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. ఇక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9 గంటలకు ఓపి కానీ గత కొద్ది రోజులుగా డాక్టర్లు సమయానికి రావడం లేదు ఉదయం 12 గంటల లోపు వస్తే వస్తారు లేకుంటే లేదు. మిశ్రమ వాతావరణంతో దగ్గు జలుబు ఒళ్ళు నొప్పులు విష జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారు కణాల సంఖ్య తగ్గి ప్రైవేటు హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారు అప్పుల పాలవుతున్నారు మందమర్రి పట్టణంలోని మండలంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ కిటకిటలాడుతున్నాయి రోగులతో. సింగరేణి అధికారులు. మందమరి మున్సిపాలిటీ అధికారులు వార్డులలో దోమల మందులు ఫాగింగ్ బ్లీచింగ్ వాడలలో చేయించాలని ప్రజలకు కోరుతున్నారు ఇక్కడి నుండి ప్రాతినిధ్యం వహిస్తున్నది కార్మిక గనులు ఉపాధి శాఖ మంత్రి వివేక్. పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ. కీలకమైన మండల కేంద్రంలో దుస్థితి పరిస్థితి ఇలా ఉంటే మారుమూల పల్లెల్లో ఇంకా ఎలా ఉంటుంది? స్థానిక నాయకుల పట్టింపు లేని తనమే?. స్థానిక నాయకులు ఎంత సేపు మంత్రి గారితో ఫోటోలు దిగడం సోషల్ మీడియాలో ఫోజులు వరకేనా వారి పాత్ర? అని ప్రజలు చర్చించుకుంటున్నారు మంత్రి ఎంపీ సహజంగానే బిజీగా ఉంటారు స్థానిక సమస్యలు పట్టించుకోవాల్సింది స్థానిక నాయకులే కదా?. ఇక్కడి ఓట్ల తోనే ఎమ్మెల్యే గెలిచే ఇంతటి కీలక ప్రాంతంపై స్థానిక నాయకులు చొరవ లేక ఈ దుస్థితిలో ఉన్నదని ప్రజలందరూ అనుకుంటున్నారు? ఇకనైనా స్థానిక నాయకులు శ్రద్ధ వహించి ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని డాక్టర్లు రెగ్యులర్గా సమయపాలనకు వచ్చేలా చూడాలని పేదలకు వైద్యం. అందేలా చేయాలని ఊరు బిడ్డలుగా మీ సామాజిక బాధ్యత కాదా? కాంట్రాక్టు పైరవీలకోసమేనా మీరు నాయకులు అని ప్రజలందరూ చర్చించుకుంటున్నారు.

## గన్నేరువరం తెలంగాణ రక్షణ సేన

## మండల అధ్యక్షుడిగా గువ్వ అభిషేక్



తెలుగు కేన్యూస్ అక్టోబర్ 23 గన్నేరువరం గన్నేరువరం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన గువ్వ అభిషేక్ ముదిరాజ్ తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీ మండల అధ్యక్షుడిగా నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన చేన్నమల్ల చైతన్యకు అభిషేక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గన్నేరువరం మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇళ్ల కేటాయింపులో

# పేదలకే మొదటి ప్రాధాన్యం





హుస్నాబాద్ ప్రాంతంలో గుడిసెల్లో జీవిస్తున్న నిరుపేదలకు, సొంతిల్లు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో తొలి ప్రాధాన్యం దక్కుతుంది అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సమాజంలో అత్యంత వెనుకబడిన అట్టడుగు వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఆయన తెలిపారు.నిర్వాసితులకు ఇందిరమ్మ ఇళ్ల భరోసా గౌరవెల్లి గండిపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం, రోడ్ల విస్తరణ పనులు అలాగే కొత్త పారిశ్రామిక పార్కుల ఏర్పాటు కారణంగా నివాసాలు కోల్పోయిన బాధితులకు ఊరట కల్పిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటువంటి అర్హులైన నిర్వాసితులకు తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.దయనీయ పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు అండగాసొంతిల్లు లేక పూరి గుడిసెల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్న దయనీయ పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తిస్తుంది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సాయం అందించి వారి సొంతింటి కల నిజం చేస్తామని ప్రభుత్వం తరఫున హామీ ఇవ్వడం జరిగింది.

## రెబెల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు

## - మంచిర్యాల ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ




మంచిర్యాల, అక్టోబర్ 23: తెలుగు కె న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య రెబెల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా మంచిర్యాల పట్టణంలో సేవా కార్యక్రమం నిర్వహించారు.మంచిర్యాల పట్టణ అధ్యక్షులు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో కేక్ కట్ చేసి, అనంతరం హాస్పిటల్ లోని పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల పట్టణ ఉపాధ్యక్షులు ఇప్ప సురేష్, జైపూర్ మండల అధ్యక్షులు నీలం శ్రావణ్ కుమార్ అనేకమంది ప్రభాస్ అభిమానులు పా పాల్గొన్నారు.

## గన్నేరువరం మండలంలో ఘనంగా ప్రజాపక్షం దినపత్రిక 8వ. వార్షికోత్సవం వేడుకలు

తెలుగు కే న్యూస్ అక్టోబర్ 23 గన్నేరువరం: ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ముందుంటూ, ప్రజల పక్షాన నిలుస్తున్న ప్రజాపక్షం దినపత్రిక 8వ. వార్షికోత్సవాన్ని గన్నేరువరం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గన్నేరువరం మండల ప్రజాపక్షం రిపోర్టర్ బుర్ర కోటేష్ గౌడ్ తో కలిసి సిపిఐ నాయకులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంనికి సిపిఐ మండల కార్యదర్శి చొక్కాల శ్రీశైలం సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతాల అంజిరెడ్డి ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రముఖులు, పాఠకులు ప్రజాపక్షం దినపత్రికకు వార్షికోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.ప్రజా సమస్యలు, స్థానిక పరిణామాలు, సామాజిక అంశాలను ప్రజలకు చేరవేయడంలో పత్రిక చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. ప్రజల గొంతుకగా మరింత సమర్థవంతంగా పనిచేసి, సమాజ అభివృద్ధికి పత్రిక మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఎనిమిదేళ్లుగా ప్రజల ఆదరణతో ముందుకు సాగుతున్న ప్రజాపక్షం దినపత్రిక భవిష్యత్తులోనూ నిష్పక్షపాత వార్తా కథనాలతో ప్రజలకు మరింత చేరువ కావాలని కోరారు. కార్యక్రమంలో .సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతల అంజిరెడ్డి, మండల కార్యదర్శి చొక్కల శ్రీశైలం, మండల సహాయ కార్యదర్శి కూన మల్లయ్య, గన్నేరువారం గ్రామ కార్యదర్శి బోయిని మల్లయ్య, గ్రామ సహాయ కార్యదర్శి బొమ్మకంటి అంజయ్య చారి,నాయమ్, నాగయ్య, గణేష్,ఓదయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా విధులు నిర్వహించాలి..

## నామినేషన్ల ప్రక్రియ నుంచి ఓట్ల లెక్కింపు ఏర్పాట్ల వరకు అప్రమత్తంగా ఉండాలి



కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సుబ్బలక్ష్మి అక్టోబర్ 23 జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశాలులికడప, అక్టోబర్ 23 : జిల్లాలో ప్రస్తుతం నిర్వహణలో ఉన్న మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియను నిబంధనల మేరకు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. శు క్రవారం రిటర్నింగ్ అధికారులు, వివిధ విభాగాల నోడల్ అధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ సమావేశంలో ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యానికి తావులేకుండా, ప్రతి దశలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ, పరిశీలన తదితర ప్రక్రియలను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నిర్వహించాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, నిబంధనల మేరకు అభ్యర్థితో పాటు అనుమతించిన ఇద్దరినే నామినేషన్ కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు. నిర్ణీత గడువులోపు నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ప్రక్రియ పూర్తిచేసే అవకాశం కల్పించాలన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీఎస్టీ, వీవీటీ బృందాలు అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు బ్యాలెట్ పెట్టెల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాలెట్ పత్రాలు, ఇతర ఎన్నికల సామగ్రిని ముందుగానే సిద్ధం చేసుకోవాలని, సంబంధిత ఏర్పాట్లలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత వైఖరి, ప్రశాంత వాతావరణం ప్రధానమని పేర్కొంటూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.స.పౌ.సం. శాఖ, వైఎస్సార్ కడప జిల్లా.

## అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా అక్టోబర్ 23, 2026 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను చేసి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో గల సమత రైస్ మిల్ ను అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లుకు కేటాయించిన వరి ధాన్యం లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని, సి.ఎం.ఆర్. ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. మండలంలోని మద్దికల్ గ్రామాన్ని ఉప తహసిల్దార్ అంజమ్మ తో కలిసి సందర్శించి గ్రామంలో చేపట్టే రీ సర్వే ప్రక్రియను ఉదయం సమయంలో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఉద్యోగుల హాజరు పట్టిక, భూభారతి దరఖాస్తుల పరిశీలన, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నిర్వహణ అంశాలను పరిశీలించారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. భూభారతి దరఖాస్తులను రికార్డులతో సరిచూసి నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. పాఠశాలలోని స్టోర్ గది, వంటగదిని తనిఖీ చేసి, పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. దసరా సెలవుల అనంతరం పాఠశాల పునః ప్రారంభమైనందున పాఠశాలను శుభ్రపరచాలని, విద్యార్థినులకు పరిశుభ్రమైన వాతావరణం, మెరుగైన వసతులు కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మందుల నిల్వలు, ఇతర వైద్య సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.మంచిర్యాల జిల్లా పౌర సంబంధాల అధికారి చేజారీ చేయనైనది

## సుర్జాపూర్ లో ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ



మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఎమ్మార్పీఎస్ సుర్జాపూర్ గ్రామ అధ్యక్షుడు అయిల్లా సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ కృష్ణపెల్లి రాజలింగు ముఖ్య అతిథిగా హాజరై , ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజశేఖర్ తో కలిసి ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం, మన హక్కుల సాధన కోసం ప్రతి ఒక్క మాదిగ బిడ్డ సంఘటితంగా ఉండి పోరాడాలని పిలుపునిచ్చారు. హక్కులను సాధించుకునే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోట సుక్కయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీహరిరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు నాతరీ శివకృష్ణ, ఆయిల్ల వెంకటేష్, మహేష్, ప్రవీణ్, రాజు ,ప్రశాంత్, సన్నీ, సతీష్, రాజ్ కుమార్, కృష్ణ, శంకర్, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బ్రౌన్ రైస్ అద్భుత లాభాలు



ఈ రోజుల్లో మనం ఎక్కువగా తెల్లటి అన్నాన్ని ఆహారంగా తీసుకుంటూ ఉంటాము. కానీ మారిన జీవన విధానం కారణంగా మనలో చాలా మంది కూడా ఎన్నో రకాల అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. అందుకే చాలా మంది కూడా తెల్లబియ్యంతో వండిన అన్నానికి బదులుగా బ్రౌన్ రైస్ ను ఎక్కువగా తీసుకుంటున్నారు. పొట్టు తీయని ఈ బ్రౌన్ రైస్ వైట్ రైస్ కంటే చాలా ఆరోగ్యకరమైనది. పైగా దీనిని తీసుకోవడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. బ్రౌన్ రైస్ ను రోజూ తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు. చాలా అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు. బ్రౌన్ రైస్ లో క్యాల్షియం, సెలీనియం, మెగ్నీషియం, మాంగనీస్, ఫోలేట్, బి కాంప్లెక్స్ విటమిన్స్ ఇంకా అలాగే ఫైబర్ వంటి పోషకాలు ఎక్కువగా ఉంటాయి. అధిక బరవుతో బాధపడే వారు బ్రౌన్ రైస్ ను తీసుకోవడం వల్ల ఖచ్చితంగా మంచి ఫలితం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ బ్రౌన్ రైస్ ను తీసుకోవడం వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. అలాగే చాలా సమయం వరకు ఆకలి వేయకుండా ఉంటుంది. మన ధ్యాస ఇతర చిరుతిళ్లకు మీదకు కూడా వెళ్లకుండా ఉంటుంది. దీంతో మనం ఈజీగా బరువు తగ్గవచ్చు. ఇంకా అలాగే బ్రౌన్ రైస్ ను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఈజీగా అదుపులో ఉంటాయి. బ్రౌన్ రైస్ లో ఫైబర్ అనేది ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇది నెమ్మదిగా జీర్ణమవుతుంది. అందుచేత రక్తంలో చక్కెర స్థాయిలు నెమ్మదిగా పెరుగుతాయి. ఇంకా అలాగే బ్రౌన్ రైస్ గ్లైసమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. కాబట్టి షుగర్ వ్యాధితో బాధపడే వారు దీనిని తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఎల్లప్పుడూ అదుపులో ఉంటాయి. బ్రౌన్ రైస్ ను తీసుకోవడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు ఈజీగా అదుపులో ఉంటాయి. దీనిలో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో బాగా సహాయపడుతుంది. కొలెస్ట్రాల్, అధిక బరువు ఇంకా షుగర్ వంటి వ్యాధులతో బాధపడే వారు వైట్ రైస్ కంటే బ్రౌన్ రైస్ ను తీసుకోవడమే మంచిది. కానీ జీర్ణసంబంధిత సమస్యలు ఇంకా తక్కువ జీర్ణశక్తి ఉన్నవారు మాత్రం బ్రౌన్ రైస్ ను తక్కువగా తీసుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

## ఉత్తరాఖండ్‌లో విషాదం

డెహ్రాడూన్ (ఉత్తరాఖండ్) : కొండచరియలు విరిగిపడటంతో ఐదుగురు యాత్రికులు మృతి చెందిన ఘటన ఉత్తరాఖండ్‌లో జరిగింది. కొద్దిరోజులుగా ఉత్తరాఖండ్‌లో ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలు కురుస్తున్నాయి. యాత్రికులు కేథార్‌నాథ్‌కు వెళుతున్న క్రమంలో రుద్రప్రయాగ జిల్లాలో ఛౌకీ ఫటాలోని టార్సిల్ ప్రాంతం వద్ద రోడ్డుపై వెళుతున్న ఓ కారుపై కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఐదుగురు యాత్రికులు అక్కడికక్కడే మరణించారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. యాత్రికుల్లో ఒకరు గుజరాత్‌కు చెందినవారిగా గుర్తించారు. ఈ ఘటనతో గుప్తకాశి–గౌరీకుండ్ గుండా కేదార్‌నాథ్ దామ్‌కు వెళ్లే జాతీయ రహదారిపై రాకపోకలను ఆపేశారు. ఉత్తరాఖండ్‌లో వానలు కురుస్తుండటంతో అధికారులు ఆగస్టు 11 నుంచి ఆగస్టు 24 వరకు కొన్ని జిల్లాల్లో రెడ్ అలర్ట్ ను ప్రకటించారు. పోలీసులు మాట్లాడుతూ ... వర్షాల వేళ ... గుప్తకాశి–గౌరీకుండ్ గుండా కేదార్‌నాథ్ దామ్‌కు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. అయితే.. కొన్ని జిల్లాలో ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని, ప్రజలంతా జాగ్రత్తలు పాటించాలని కోరారు. వాహనదారులకు పలు సూచనలు చేశారు.

## మోడీపై నిప్పులు చెరిగిన నితీష్

పాట్నా : పార్లమెంట్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగ తీరుపై బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ నిప్పులు చెరిగారు. ప్రతిపక్ష పార్టీల కూటమి ఇండియాను 'అహంకారి' అని మోడీ విమర్శించడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం మీడియాను కూడా నియంత్రిస్తోందని, టివిల్లో ప్రతిపక్షాల గొంతులను వినిపించడానికి లేదా వార్తా పత్రికల్లో ప్రతిపక్షాల మాటలను ముద్రించడానికి కూడా అనుమతించడం లేదని ఆయన విమర్శించారు. మీడియాలో ప్రస్తుతం ఒక వైపు వార్తలు మాత్రమే వస్తున్నాయన్నారు. పురాతన కాలం నుండి అనేక వ్యాధులను నయం చేయడానికి దీనిని ఉపయోగిస్తున్నారు. రావి చెట్టు ఆకులు మన మొత్తం శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. రావి ఆకులను మీరు ఎలా తీసుకోవాలి..దాని ప్రయోజనాలు ఏమిటి ఇక్కడ తెలుసుకుందాం. రావి ఆకుల్లోని పోషకాల గురించి చెప్పాలంటే, ఇందులో క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్, ప్రొటీన్ ఫైబర్ వంటి అనేక గుణాలు ఉన్నాయి. అంతే కాదు, రావి ఆకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ బయోటిక్ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి అనేక వ్యాధులను దూరం చేస్తాయి. 1. మీరు ప్రతి రోజూ ఉదయం లేత ఆకుల రసాన్ని తాగితే, అది మీ ఊపిరితిత్తులను నిర్విషీకరణ చేస్తుంది. ఊపిరితిత్తులలో వాపు సమస్యలు, శ్వాస సమస్యలు ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఊపిరితిత్తుల సమస్యలకు ఇది దివ్యౌషధం. 2. రావి ఆకుల్లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. కాబట్టి సీజనల్ వ్యాధులతో బాధపడేవారు దీని రసాన్ని తీసుకోవాలి. జలుబు, దగ్గుతో బాధపడేవారు రోజూ పూలు, ఆకుల రసాన్ని తాగాలి. 3. ఆకుల రసాన్ని తాగడం వల్ల జీర్ణ సమస్య తొలగిపోతుంది. మీరు డయేరియాతో బాధపడుతున్నట్లయితే, దాని రసం తాగడం వల్ల మీ సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లో బిజెపిని తుదముట్టిస్తామని నితీష్ కుమార్ ప్రకటించారు. 'బీహార్‌లో బిజెపికి అంతం తప్పదని వారు భయాందోళనల్లో ఉన్నారు. పాట్నా నుంచే ప్రతిపక్షాల ఐక్యత మొదలైంది. మా ఐక్యత వారికి ఇబ్బందిగా మారింది' అని నితీష్ అన్నారు. బీహార్‌కు కేంద్రం ప్రత్యేక హోదా ఇచ్చివుంటే మరింత అభివృద్ధి సాధించివుండేదని పునరుద్ఘాటించారు.

## మణిపూర్ మండుతుంటే..ప్రధాని జోకులా?

న్యూఢిల్లీ: నెలల తరబడి మణిపూర్ మండుతుంటే ఈ అంశంపై చర్చకు సమాధానమిచ్చే సందర్భంలో ప్రధాని నవ్వులు చిందిస్తూ, జోక్‌లు విసరడాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ప్రధాని హౌదాకు ఇది తగదన్నారు. శుక్రవారం నాడిక్కడ ఎఐసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మణిపూర్‌లో భరత మాతను ప్రధాని మోడీ, హౌంమంత్రి అమిత్ షాలే హత్య చేశారన్న తన వ్యాఖ్యలను పునరుద్ఘాటించారు. "పార్లమెంటులో ప్రధానమంత్రి 2213 గంటల సేపు ఇచ్చిన సమాధానంలో . మణిపూర్‌పై రెండు నిమిషాలు మాత్రమే మాట్లాడారు. రాష్ట్రాన్ని, అక్కడి మహిళలను ప్రధాని "ఎగతాళి" చేశారు. మణిపూర్ నెలల తరబడి మండుతోంది. ప్రజలు విలువైన ప్రాణాలు కోల్పోయారు. అత్యాచారాలు జరిగాయి. కానీ ప్రధాని మాత్రం నవ్వులు చిందిస్తూ, జోకులు విసిరారు. ఇది ఆయనకు తగదు" అని రాహుల్ విమర్శించారు. మణిపూర్ ఘర్షణలను ఆర్మీ కేవలం రెండు రోజుల్లో నిలిపివేయగలదన్నారు. కానీ మణిపూర్ రగులుతూనే ఉండాలని ప్రధాని కోరుకున్నారని, మంటలను చల్లార్చే ప్రయత్నం చేయలేదని ధ్వజమెత్తారు. మణిపూర్‌ను సైన్యం అదుపులోకి తీసుకోవాలని తాను కోరినప్పుడు బిజెపి తనను విమర్శించిందని అన్నారు. మొదటిసారిగా, భరత మాత అనే పదాన్ని పార్లమెంట్ నుండి బహిష్కరించారు. ఇది దేశాన్ని అవమానించడమే. నేను చెప్పింది తప్పా? ప్రతి ఒక్కరూ శాంతియుతంగా, సామరస్యపూర్వకంగా, ఆప్యాయతతో జీవించే భారతదేశ ఆలోచన అయిన భరత మాత మణిపూర్‌లో హత్యకు గురైంది, ఇది వాస్తవం" అని రాహుల్ గాంధీ అన్నారు. తాను గత 19 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నాను. అన్ని రాష్ట్రాలకు వెళ్లాను. కానీ మణిపూర్‌లో చూసిన వాటిని తెగకు చెందినవారు ఎవరూ లేకుండా చూడాలని చెప్పారని, కుకీ ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి నెలకొందని కాంగ్రెస్ నాయకుడు చెప్పారు. మణిపూర్‌ను కుకీ, మెయితీగా విభజించారు. మణిపూర్ ఓ రాష్ట్రంగా ఉనికిలో లేదు. ఇదే తాను పార్లమెంట్‌లో చెప్పానని రాహుల్ అన్నారు. మీడియాను వారు (కేంద్రం) అదుపులో పెట్టుకున్నారు. రాజ్యసభ, లోక్‌సభ టివిని కూడా వారే నియంత్రిస్తున్నారని అన్నారు. భరతమాతపై ఎక్కడ దాడి జరిగినా అక్కడ తాను ఉంటానని రాహుల్ చెప్పారు.

## షా ఆరోపణలకు కౌంటర్

న్యూఢిల్లీ : పార్లమెంటు వర్షకాల సమావేశాల్లో ప్రతిపక్షాలకే కాదు.. మిత్ర పక్షాల సభ్యులకూ తగిన గౌరవం దక్కటం లేదు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆరోపణలు, కౌంటర్లు వచ్చినా వారి గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతున్నది. ఇందుకు రాజ్యసభలో చోటు చేసుకున్న ఒక ఘటనే నిదర్శనం. బీజేపీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీయే)లో భాగస్వామి అయిన మిజో నేషనల్ ఫ్రంట్ ఎం.పీ కె వన్‌లాల్వేనా రాజ్యసభలో మాట్లాడుతూ.. మణిపూర్‌లోని గిరిజనులను మయన్మారీలు అని పిలవడం తప్పు అని నొక్కిచెప్పడానికి ప్రయత్నించారు. అయితే, వెంటనే ఆయన మైక్ కట్ అయింది. మణిపూర్‌లో జరిగిన హింసాకాండ నేపథ్యంలో మయన్మార్ నుంచి వలసలను ప్రస్తావిస్తూ కేంద్ర హౌం మంత్రి అమిత్ షా రెండు రోజుల క్రితం ఒక ప్రసంగం చేశారు. ఈ ప్రసంగంపై మిజోరాం నుంచి ఏకైక రాజ్యసభ ఎం.పీ అయిన వన్‌లాల్వేనా స్పందించటం.. ఆ తర్వాత మైక్ కట్ కావటం గమనార్హం. గురువారం రాజ్యసభలో ప్రతిపక్షాలు మణిపూర్‌లో పరిస్థితిపై రూల్ 167 (ప్రజా ప్రయోజనాల అంశంపై చర్చ) కింద చర్చకు డిమాండ్ చేశాయి. అయితే, రాజ్యసభ ఛైర్‌పర్సన్ జగదీప్ ధన్‌ఖర్ మాత్రం కార్యకలాపాలను వాయిదా వేశారు. అలాగే, వన్‌లాల్వేనా ప్రసంగాన్ని రికార్డ్ చేయవద్దని ఆదేశించారు. ఇటు మిజో నేషనల్ ఫ్రంట్ ఎంపీకి ప్రతిపక్షాలు మద్దతు తెలిపాయి. మరికొందరు నినాదాలు చేస్తూ సభ వెల్‌లోకి వెళ్లారు.

## 'అయోధ్య'లో అవకతవకలు

### గుర్తించిన కాగ్ నివేదిక

న్యూఢిల్లీ : స్వదేశ్ దర్శన్ పథకం కింద కేంద్రం అయోధ్య అభివృద్ధి ప్రణాళిక అమలులో అవకతవకలు జరిగినట్టు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (కాగ్) నివేదించింది. అక్రమాలలో కాంట్రాక్టర్లకు ప్రయోజనాలు ఉన్నాయని ఒక ఆంగ్ల దినపత్రిక వివరించింది. కాగ్ జనవరి 2015 నుంచి మార్చి 2022 మధ్య స్వదేశ్ దర్శన్ స్కీమ్‌ను ఆడిట్ చేసింది. ఆడిట్ నివేదిక బుధవారం పార్లమెంటులో సమర్పించబడింది. అలాగే, ఆరు రాష్ట్రాల్లోని ఆరు ప్రాజెక్టులు లేదా సర్క్యూట్‌లలో కాంట్రాక్టర్లకు రూ. 19.73 కోట్ల అనధికారిక ప్రయోజనాలు చేకూర్చినట్లు నివేదిక పేర్కొనటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అయోధ్య ప్రాజెక్టుకు సంబంధించిన అనవసర ప్రయోజనాలపై కాగ్ నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాజ్‌కీయ నిర్మాణ్ నిగమ్ అమలు చేసే ఏజెన్సీ ద్వారా నిమగమైన కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ ధర రూ. 62.17 కోట్లలో ఐదు శాతం (రూ.3.11 కోట్లు) చొప్పున పనితీరు హామీని సమర్పించాల్సి ఉంటుంది. అయితే, కాంట్రాక్టర్ దాని రెన్యువల్ సమయంలో (సెప్టెంబర్ 2021) తక్కువ మొత్తంలో (అంటే రూ. 1.86 కోట్లు మాత్రమే) పనితీరు హామీని సమర్పించారు. ఇందుకు రికార్డులో ఎలాంటి కారణమూ చూపకపోవటం గమనార్హం. "అయోధ్యలోని గుప్తర్ ఘాట్ వద్ద పని 14 లాట్‌లుగా సమాన సైజులుగా విభజించబడింది. వివిధ ప్రైవేట్ కాంట్రాక్టర్లకు పనులు అప్పగించబడ్డాయి. అయినప్పటికీ, కాంట్రాక్టర్లు అందించే ఆర్థిక బిడ్‌లు లేదా రేట్లను తులనాత్మక విశ్లేషణ చేయడంలో ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ (ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్) తగిన జాగ్రత్తలు తీసుకోలేదు. అదే కాంట్రాక్టర్‌లకు ఒకే రకమైన పనులు, మంజూరైన ఖర్చులను అందజేసింది. రూ. 19.13 లక్షలను ఆదా చేయటంలో విఫలమైంది" అని పేర్కొన్నది. "ముగ్గురు కాంట్రాక్టర్లకు పనులు అప్పగించిన తర్వాత వారి జీఎస్టీ రిజిస్ట్రేషన్లను రాష్ట్ర ప్రభుత్వం సుమోటోగా రద్దు చేసింది. అయితే, ఒక కాంట్రాక్టర్‌కు అతని జీఎస్టీ రిజిస్ట్రేషన్‌కు వ్యతిరేకంగా మొత్తం రూ. 19.57 లక్షలు సక్రమంగా చెల్లించబడ్డాయి. మిగిలిన ఇద్దరు కాంట్రాక్టర్ల విషయంలో చెల్లింపు పెండింగ్‌లో ఉన్నది" అని కాగ్ నివేదికను ఉటంకిస్తూ ఒక ఆంగ్ల పత్రిక వివరించింది. అమలు చేయని పనులకు కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించారని కాగ్ పేర్కొన్నది.

## న్యాయ వ్యవస్థ స్వాతంత్ర్యాన్ని దెబ్బతీస్తున్నారు !

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషన్‌ను నియంత్రించేందుకు మోడీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలను సిపిఎం పొలిట్‌బ్యూరో ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించింది. సుప్రీంకోర్టు తీర్పులను వ్యతిరేకించడం ద్వారా న్యాయ వ్యవస్థకు రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన స్వాతంత్ర్యాన్ని మోడీ ప్రభుత్వం దెబ్బ తీస్తున్న తీరును నిరసించింది. ప్రధాని, లోక్‌సభలో ప్రతిపక్ష నేత, భారత ప్రధాన న్యాయమూర్తిలతో కూడిన కమిటీ ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను, ఇతర ఎన్నికల కమిషనర్లను నియమించాలని సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. తాజాగా మోడీ ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లులో భారత ప్రధానన్యాయమూర్తి స్థానంలో ప్రధాని నియమించే కేంద్ర మంత్రిని ఉంటారని ప్రతిపాదించింది. అంటే కార్యనిర్వాహక వర్గ మెజారిటీ అభిప్రాయమే అమలౌతుంది. దీనివల్ల నిష్పాక్షితక, ఎన్నికల కమిషన్ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు నాశనమవుతాయి. ప్రభుత్వ ఒత్తిళ్లు, ప్రభావాలు లేకుండా స్వేచ్ఛగా, సక్రమంగా ఎన్నికలు నిర్వహించేందుకు నిష్పాక్షికతతో వ్యవహరించే ఎన్నికల కమిషన్ వుండాలని భారత రాజ్యాంగం పేర్కొంటోందని సిపిఎం గుర్తు చేసింది. ఢిల్లీ ప్రభుత్వ అధికారాలపై సుప్రీం కోర్టుకు చెందిన మరో రాజ్యాంగ ధర్మాసనం తీర్పును వ్యతిరేకించిన వెంటనే ప్రభుత్వం ఈ చర్యను తీసుకుంది. ఈ తీర్పును రద్దు చేస్తూ మొదటగా మోడీ ప్రభుత్వం ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. ఆ తర్వాత విభాగాలను నియంత్రించేందుకు మోడీ ప్రభుత్వం చేపట్టిన చొరవలు పూర్తిగా హేయమైనవని, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని సిపిఎం పేర్కొంది.

## బీరకాయలు తినడం వల్ల లాభాలా..?

మనకు ఎక్కువగా దొరికేటువంటి కూరగాయలలో చాలా రకాల పోషకాలు అలాంటి వాటిలో బీరకాయ కూడా ఒకటి. మానవ శరీరంలో ఎక్కువగా పోషకాలు అనేటి కూరగాయల ద్వారానే లభిస్తాయి. అందుచేతనే ప్రతిరోజు కూడా కూరగాయలు తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయని వైద్యులు సూచిస్తూ ఉంటారు. కొన్ని రకాల కూరగాయలు తినడానికి పెద్దగా ఆసక్తి చూపించారు అలాంటి వాటిలో బీరకాయ కూడా ఒకటి. బీరకాయ తో కర్రీ ,వేపుడు, సాంబార్ తదితర వాటిని ఎక్కువగా వండుకుంటూ ఉంటారు. కొంతమంది బీరకాయతో చేసేటువంటి వంటలను ఇష్టంగా తింటే మరి కొంతమంది మాత్రం ఆఇష్టంగా వ్యవహరిస్తూ ఉంటారు. బీరకాయలో ఎక్కువగా నీటి శాతం ఉన్నందువలన వీటిని కనీసం వారంలో ఒకసారైనా తినడం వల్ల మన శరీరం డిహైడ్రేట్ కి గురి కాదట. బీరకాయలలో విటమిన్ ఏ ,విటమిన్ సి, మెగ్నీషియం, ఐరన్, జింక్ పొటాష్ తదితర పోషకాలు కూడా లభిస్తాయి. బీరకాయ లో ఉండే ప్రతి ఒక్క పోషకం కూడా మన శరీరానికి ఆరోగ్యంగా ఉండేలా కాపాడుతూ ఉంటుందట. ముఖ్యంగా ఎవరైనా సరే రక్తహీనత సమస్యతో బాధపడేవారు బీరకాయను ఎలా అయినా తిన వచ్చు. ఇలా తినడం వల్ల వారికి ఆ సమస్య నుండి విముక్తి పొందవచ్చు. బీరకాయలు ఎక్కువగా ఐరన్ ఉండడం వల్ల ఇలాంటి సమస్యను తొందరగా నయం చేస్తుందట. బీరకాయలు తింటూ ఉండడం వల్ల రక్తహీనత సమస్యను దూరం చేయడమే కాకుండా రక్తప్రసరణను కూడా సాఫీగా అయ్యేలా చేస్తుందట. అంతేకాకుండా మన శరీరంలో ఉండే అవయవాలను కూడా చాలా ఆరోగ్యంగా ఉండేలా చేస్తుందని నిపుణులు తెలియజేస్తున్నారు. బీరకాయ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది అందుచేతనే వీటిని ప్రతి ఒక్కరు తినడం మంచిదని వైద్యులు సూచిస్తూ ఉంటారు. బీరకాయలలోని గింజలు కూడా ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మరి ఎవరైనా బీరకాయలు తినకుండా అయిష్టంగా ఉంటే వారు తినడం చాలా మంచిది.

## కరివేపాకుతో ఈ జబ్బులు మాయం?



కరివేపాకును మనం ఎక్కువగా మనం తినే కూరల్లో ఉపయోగిస్తూ ఉంటాం. దీన్ని కూరల్లో, ముఖ్యంగా పోపుల్లో వేయడం వల్ల వాటికి మంచి టేస్ట్ అనేది వస్తుంది. ఈ కరివేపాకును కొందరు మాత్రం కారం పొడిగా కూడా చేసుకుని తింటారు. ఈ పొడిని ఎక్కువగా బాలింతలకు పెడతారు. అయితే ఈ ఆకులను చాలామంది కూడా కూరల్లో నుంచి తీసి పడేస్తారు. కానీ దీని వల్ల మనకు చాలా లాభాలు ఉన్నాయి..అసలు కరివేపాకులో ఉండే పోషకాలు అన్నీ ఇన్నీ కావు. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు చాలా పుష్కలంగా ఉంటాయి. అందుకే ప్రతి రోజూ కూడా మనం ఈ కరివేపాకు తీసుకోవడం వల అధిక కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఇంకా అలాగే ఇది గుండె సంబంధిత వ్యాధులను కూడా రాకుండా చూస్తుంది. కరివేపాకు శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ను తొలగించి మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. కరివేపాకుతో చాలా వ్యాధులకు ఈజీగా చెక్ పెట్టవచ్చు. ప్రస్తుత కాలంలో అసలు చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరికీ డయాబెటీస్ సమస్య వస్తుంది. ఇలాంటి వారికి కరివేపాకు చాలా బాగా పని చేస్తుంది. కరివేపాకు సారం చక్కెర స్థాయిలను ఈజీగా అదుపులో ఉంచుతుంది. అంతేగాక శరీరంలో ఉన్న ఇన్సులిన్ ని కరివేపాకు ఈజీగా మెరుగుపరుస్తుంది. ఈ కరివేపాకును నిత్యం తినడం వల్ల అధిక బరువుకు ఈజీగా చెక్ పెట్టవచ్చు. ఇది శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను ఈజీగా నియంత్రణలో ఉంచుతుంది. అందుకే బరువు తగ్గాలనుకునే వారు కరివేపాకును డైలీ ఆహారంలో చేర్చుకుంటే వారికి కొద్ది రోజుల్లో మార్పు కనిపిస్తుంది. ఇక పడగడుపున కొంతమంది వికారంతో బాధపడుతూంటారు. దీంతో తలనొప్పి కూడా ఈజీగా వస్తుంది. ఇంకా అలాగే గర్భిణిలు కూడా వికారంగా ఫీల్ అవుతూ ఉంటారు. ఇలాంటి వాళ్లకు కరివేపాకు చాలా బాగా పని చేస్తుంది. ఈ కరివేపాకులో బ్యాక్టీరియా, వైరస్ లతో పోరాడే శక్తి ఎక్కువగా ఉంటుంది.

## దేవుడి గదిలో వేసే ముగ్గు

### వెనుక ఉన్న ఆంతర్యం ఇదే?



మామూలుగా హిందువులు ఉదయాన్నే నిద్ర లేచి స్నానం చేసి కల్లాపు చల్లి ముగ్గు పెడుతూ ఉంటారు. ముఖ్యంగా మనకు ఇటువంటి వాతావరణం పల్లెటూర్లలో ఎక్కువగా కనిపిస్తూ ఉంటుంది. సిటీలలో అనే అపార్ట్మెంట్స్ మెయిన్ రోడ్స్ కాబట్టి ఇలాంటి సంప్రదాయాలను పాటించాలన్నా కూడా వారికి సమయం, ప్లేస్ లు ఉండవు. అయితే చాలామందికి ఇంటిముందు వేసే ముగ్గు, దేవుడి మందిరంలో వేసే ముగ్గు గురించి అంతగా తెలియదు. ఏ దేవత పూజ చేస్తున్నా దైవాన్ని ఉంచే పీట మీద మధ్యలో చిన్న ముగ్గు వేసినా, నాలుగు వైపులా రెండేసి గీతలను తప్పకుండా గీయాలి. నక్షత్రం ఆకారం వచ్చేలా గీతలతో వేసిన ముగ్గు భూత, ప్రేత, పిశాచాలను ఆ దరిదాపులకు రాకుండా చేస్తుంది. అంతేకాకుండా , మనం వేసే పద్మాలు, చుక్కల ముగ్గులలో కూడా మనకు తెలియని అనేక కోణాలు దాగి ఉన్నాయి. అవి కేవలం గీతలే కాదు, యంత్రాలు కూడా. యంత్ర, తంత్ర శాస్త్ర రహస్యాలతో కూడి ఉండడం వలన మనకు హాని కలిగించే చెడ్డశక్తులను దరిచేరనీయవు. అందుకే ఏ ముగ్గునైనా తొక్కకూడదు. తులసి మొక్క దగ్గర అష్టదళపద్మం వేసి దీపారాధాన చేయాలి. యజ్ఞయాగాదులలో యజ్ఞగుండం మీద నాలుగు గీతలతో కూడిన ముగ్గులేయాలి. దైవకార్యాలలో కూడా నాలుగు గీతలతో కూడిన ముగ్గులు వేయాలి. నూతన వధూవరులు తొలిసారి భోజనం చేసే సమయంలో వారి చుట్టుప్రక్కల లతలు, పుష్పాలు, తీగలతో కూడిన ముగ్గులు వేయాలి. దేవతా రూపాలను, ఓం, స్వస్తిక్, శ్రీ గుర్తులను పోలిన ముగ్గులు వేయకూడదు. ఒకవేళ వేసినా వాటిని తొక్కకూడదు. ఏ స్త్రీ అయితే దేవాలయంలో అమ్మవారు, శ్రీ మహావిష్ణు ముందు నిత్యం ముగ్గులు వేస్తుందో, ఆ స్త్రీకి 7 జన్మలవరకు వైధవ్యం రాదట. అటువంటి స్త్రీలు సుమంగళిగానే మరణిస్తారట. పండుగ వచ్చిందా కదా అని, నడవడానికి చోటు లేకుండా వాకిలంతా ముగ్గులు పెట్టకూడదు. అంతేకాదండోయ్! మనం రోజూ ముగ్గులు వేయలేక పెయింటింగ్ వేస్తాం. దాన్ని ముగ్గుగా శాస్త్రం అంగీకరించదు. ఏ రోజుకారోజు బియ్యపుపిండితో ముగ్గు పెట్టాలి. నిత్యం ఇంటి ముందు, వెనుక భాగంలో, తులసి మొక్క దగ్గర, దీపారాధన చేసే ప్రదేశంలో ముగ్గు వేయాలి. ముగ్గు అంటే అదో పాజిటివ్ సైన్ దైవ శక్తులను ఇంట్లోకి ఆకర్షిస్తుంది. ముగ్గులు ఒకప్పుడు సూచకాలుగా పనిచేసేవి. పూర్వం ముందైనా ముగ్గు లేదంటే ఆ ఇంటికి వేళ్ళేవారు కాదు. భిక్షగాళ్లు కూడా ముగ్గు లేని ఇళ్ళకు వెళ్ళి భిక్షం అడిగేవారు కాదు. ముగ్గు లేదంటే అక్కడ అశుభం జరిగిందని గుర్తు. అందుకే మరణించిన వారికి శ్రాద్ధకర్మలు చేసే రోజున ఉదయం ఇంటిముందు ముగ్గు వేయరు.

# బల్దియాలో టిఆర్ఎస్ జండా ఎగరవేస్తాం

**- ప్రజలకు సుపరిపాలన అందేయడమే టీఆర్ఎస్ లక్ష్యం**

**- రాజధాని రణభేరి సభ లో కవిత ..**

శేరిలింగంపల్లి తెలుగు కె న్యూస్ : రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో అన్ని డివిజన్ లలో పోటీ చేసి బల్దియా లో టిఆర్ఎస్ జండా ఎగరవేస్తామని ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత అన్నారు. ఉమ్మడి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జీ వాసిలీ చంద్రశేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ లోని నరేన్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన రాజధాని రణభేరి సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన పట్టభద్రుల ఎమ్మెల్సీ తొలి అభ్యర్థి అయిన శ్రీకాంత్ గౌడ్ ను ఆశీర్వదించాలని కోరారు. ఇక ముందు రాబోయే మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామన్నారు.జి హెచ్ఎంసి లో నీ 300 డివిజన్లలో కూడా కూడా పోటీ చేస్తామని, ఖైరతాబాద్ ఉప ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ఆమె ఈ సందర్భంగా తెలిపారు. హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతం చేస్తామంటే ఒప్పుకోలేదనీ, హైదరాబాద్ 400 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందని, ఆ చరిత్ర ను తెలుసుకోవాలనీ, చరిత్ర తెలవలేనోడు నాయకులు కాలేర్ అన్నారు. హైదరాబాద్ నగరంలో కోటి మంది జనాభా కు కావాల్సిన అవసరాలు ఇప్పుడున్న ప్రభుత్వం తీర్చడం లేదని, మనం ఆ అవసరాలు తీర్చాలనీ పేర్కొన్నారు.వందల ఏళ్ల క్రితం ముత్యాలను సృష్టించిన ఘనత సైబరాబాద్ కు ఉందని ఇపుడు ఐటీ రంగంలో ప్రపంచంలోనే ప్రత్యేక స్థానంలో ఉందని,ఐటీ ఉద్యోగుల కోసం ఒక పాలసీ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పెట్టుబడిదారులకు స్వాగతం పలకాలని, కానీరేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్తున్నాడనీ, మళ్ళీ వచ్చే ఆర్థిక సమ్మిట్ లో ఏం చేస్తారో చెప్పండనీ కోరారు. డమ్మీ సమ్మిట్ ల పేరుతో రావద్దని హెచ్చరించారు. మన టి ఆర్ ఎస్ పార్టీకి కమిట్ మెంట్ ఉన్న కార్యకర్తలు కావాలనీ సూచించారు. విశ్వ నగరం అని చెప్పుకుంటున్నాం కానీ నగరంలో మంచి నీళ్ళు లేవనీ నీళ్లు ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వాన్ని ఇప్పుడే చూస్తున్నా మన్నారు.



మన వాళ్ళు గల్లిల్లో తిరగాలనీ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలనీ. ప్రజల కోసం పని చేద్దామని పిలుపు నిచ్చారు. చెత్త గురించి అయితే చెప్పాల్సిన పనే లేదనీ, నగరంలో ఉన్న 50 వేల మంది కార్మికుల పొట్టకొడుతున్నా రనీ. ఇది న్యాయమా అని ప్రశ్నించారు. అలా చేస్తే చూస్తూ ఊరుకో మనీ. సీఎం ఇంటిముందు చెత్త పోసి నిరసన తేలుపుతామన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం కూరగాయలు అమ్మే వారికి ఏసీ ఆటోలు ఇవ్వాలనీ కోరారు. నగరంలోని రోడ్ల కోసం11 వేల నిధులున్నాయనీ, కానీ రోడ్లు మాత్రం గుంతల మయంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. గర్భిణీ ల గురించి. ముసలలోల్ల గురించి ఆలోచించాలనీ రోడ్లు బాగు చేయాలని కోరారు. కుక్కల, దోమల బెడద ఎక్కువగా ఉందని, దోమలు టవర్లు కట్టాయనే వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతుందన్నారు. హైదరాబాద్ నగరం ది ఏ ఆలత్ ఉండేదని ఏం అలత్ అయిందన్నారు.అన్నిట్లో అవినీతే మిగిల్చారనీ, మంచి మార్పు కోసమే పార్టీ పెట్టామనీ పేర్కొన్నారు.మానవత్వం తో కూడిన పాలన రావాలనీ, హైదరాబాద్ చుట్టూ కూరగాయలు పండించాలి. కానీ రెడ్డి బ్రదర్స్ వల్ల అన్ని పంటలు పోయాయన్నారు. యువత కోసం కొత్త తరం ఆలోచనలతో ముందుకు వెళ్తామన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.

## మాధవరం-1 జనసేన ఎంపీటీసీ అభ్యర్థిగా సుభాషిని



సిద్దవటం తెలుగు కే న్యూస్, అక్టోబరు 23 స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా సిద్దవటం మండలం మాధవరం–1 ఎంపీటీసీ స్థానానికి జనసేన పార్టీ అభ్యర్థిగా అవ్వారు సుభాషిని శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. మాధవరం–1 ఎంపీటీసీ స్థానంలో జనసేన అభ్యర్థిగా ఆమె పోటీకి సిద్ధమయ్యారు. మండలంలో ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో రాజకీయ సందడి నెలకొంది.

## ఫోక్సో కేస్ లో ఏడుగురు రిమాండ్

జనగామ నియోజకవర్గం తెలుగు కే న్యూస్ చేర్యాల సబ్ డివిజన్, (అక్టోబర్23)మద్దూర్:– మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన “”పోక్సో కేసు”” లో నిందితులు ఏడుగురిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కి పంపించారు. ఈ కేసులో బాధితురాలు మైనర్ కావడం, మరియు ముగ్గురు నిందితులు, కూడా మైనర్ కావడం వల్ల ,వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుంది. ఈ కేసులో నిందితులకు గౌరవ హుస్నాబాద్ ఎసిపి పర్యవేక్షణలో “”రాపిడ్ కిట్”” సహాయంతో “”డ్రగ్స్ టెస్టు”” కూడా చేయడం జరిగింది. ఇట్టి టెస్ట్ లో నిందితులు డ్రగ్స్ సేవించినట్లు తేలలేదు. సీఐ బానోతు రమేష్ నాయక్ మీడియాకు ఒక ప్రకటన తెలిపారు.

## భారత రాష్ట్ర సమితి ( బి ఆర్ఎస్) పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గం

## హుస్నాబాద్ మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం

## పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్



హుస్నాబాద్,రిపోర్టర్: అక్టోబర్ 23, తెలుగు ( కె 24 న్యూస్ ) హుస్నాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన హుస్నాబాద్ మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్ హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత బలోపేతం, గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం, పార్టీ నాయకులు మరియు కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలపై చర్చించారు.బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని సతీష్ కుమార్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ హుస్నాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో హుస్నాబాద్ మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ తరపున ఎంపీటీసీ అభ్యర్థిగా టీ ధనలక్ష్మి నామినేషన్

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండలం అక్టోబర్ 23 కే 24 న్యూస్ యాదమరి మండలం కీనాటం పల్లి ఎంపీటీసీ సెగ్మెంట్ ఎంపీటీసీ అభ్యర్థిగా కి ధనలక్ష్మి భారీ జన సమూహం ఊరేగింపుగా నామినేషన్ వేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అభ్యర్థి టీ ధనలక్ష్మి తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి హేమగిరి చిట్టి జిల్లా ప్రధాన కార్యదర్శి ధనమే ప్రకాష్ యూత్ అధ్యక్షులు గుణశేఖర్ నరేష్ అన్నద నాయుడు త్యాగరాజుల నాయుడు వినాయకం పూర్ణ పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మెరిట్-కమ్-సీనియారిటీ సమస్యపై తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ గౌరవ మంత్రికి వినతిపత్రం సమర్పణ



ఈ రోజు తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ గౌరవ మంత్రిని కలిసి, విద్యుత్ శాఖలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సీనియారిటీ మరియు పదోన్నతి ప్రయోజనాలకు సంబంధించిన దీర్ఘకాలిక మెరిట్–కమ్–సీనియారిటీ సమస్యపై వినతిపత్రం సమర్పించడం జరిగింది.తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ బక్క దానయ్య గారు, రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ శ్రీ అరేపల్లి మోహన్ గారి నాయకత్వంలో, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారితో కలిసి ఈ వినతిని సమర్పించారు.మెరిట్–కమ్–సీనియారిటీ విధానం అమలు వల్ల విద్యుత్ శాఖలోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సీనియారిటీ మరియు పదోన్నతి ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలుగుతోందని గౌరవ మంత్రికి వివరించడం జరిగింది. ఈ విధానానికి సంబంధించి ఎలాంటి ప్రభుత్వ ఉత్తర్వు (+.నా.) లేదా సాధారణ పరిపాలనా శాఖ (+ూణ) మార్గదర్శకాల్లోనూ ఆధారం లేదని తెలియజేస్తూ, ఉద్యోగుల హక్కులను పరిరక్షించాలని కోరడం జరిగింది.దీనిపై గౌరవ మంత్రి సానుకూలంగా స్పందించి, టీజీఎన్పీడీసీఎల్ సీఎండీతో స్వయంగా మాట్లాడారు. విద్యుత్ సంస్థల సీఎండీలందరూ, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు సాధారణ పరిపాలనా శాఖ (+ూణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శితో సమావేశం ఏర్పాటు చేసి, ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు:

- శ్రీ అరేపల్లి శ్రీనివాస్
- శ్రీ కె. ఉపేందర్
- శ్రీ దయానంద్
- ఇతర అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సీనియారిటీ మరియు పదోన్నతి హక్కుల పరిరక్షణకు సానుకూలంగా స్పందించి, సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చిన గౌరవ మంత్రికి అసోసియేషన్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం అసోసియేషన్ ఐక్యంగా కృషి చేస్తుంది. ఈ దీర్ఘకాలిక సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందని ఆశిస్తున్నాము.తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నం. 202/2010

## బాలవికాస ఆధ్వర్యంలో వృద్ధులకు నిత్యావసర సరుకులు, దుస్తుల పంపిణీ



బెజ్జంకి తెలుగు కే న్యూస్ అక్టోబర్ 23 బెజ్జంకి క్రాసింగ్ బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో అనాథ వృద్ధుల ఆదరణ దినోత్సవాన్ని నిర్వహించి వృద్ధులకు నిత్యావసర సరుకులు, దుస్తులను పంపిణీ చేశారు. ఒక్కొక్కరికి రూ.5 వేల విలువైన వస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బెజ్జంకి ఎస్సై తోట తిరుపతి మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మానవత్వానికి ప్రతీకలని అభినందించారు. కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన బాలవికాస సిబ్బందికి కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ సేవా కార్యక్రమాల్లో తన వంతు బాధ్యత నిర్వహిస్తానని తెలిపారు.బాలవికాస ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అమూల్య సంస్థ చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామ సర్పంచ్ గాజె రవళి, దాచారం ఉపసర్పంచ్ ధీటి బాల నర్సు, బోనగిరి శ్రీనివాస్, నాచారం విజయ, కోఆర్డినేటర్లు అన్నమేరి, వట్టి సుజాత, విలేజ్ లీడర్లు గాదె సుజాత, వనిత తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గా కన్నోజు రామకృష్ణ



హుస్నాబాద్, రిపోర్టర్:అక్టోబర్ 23, తెలుగు ( కె 24 న్యూస్) సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బిఆర్ఎస్ పట్టణ మాజీ అధ్యక్షులు మాజీ ఏజీపీ కన్నోజు రామకృష్ణను హుస్నాబాద్ నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గా మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ శుక్రవారం రోజున నియమించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గం బిఆర్ఎస్ లీగల్ సెల్ కన్వీనర్ గా తన వంతు బాధ్యతలు సామర్థవంతంగా నిర్వహించాలని నాయకుల కార్యకర్తల కేసుల సమస్యలు త్వరత్వరగా పరిష్కరించేందుకు న్యాయ సలహాలు ఇస్తూ కృషి చేయాలని కోరారు. అనంతరం కన్నోజు రామకృష్ణ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి కార్యకర్తల సమస్యలు పరిష్కరించేందుకు బిఆర్ఎస్ లీగల్ సెల్ కన్వీనర్ గా కృషి చేస్తానని తెలిపారు.పలువురు నాయకులు కన్నోజు రామకృష్ణకు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## యాదమరిలో ఘనంగా టీ ధనలక్ష్మి నామినేషన్.. పోటెత్తిన జనసందోహం






చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరి అక్టోబర్ 23 తెలుగు కే న్యూస్ యాదమరి మండలంలో కీనాటంపల్లి ఎంపీటీసీ సెగ్మెంట్ అభ్యర్థిగా టీ ధనలక్ష్మి భారీ ర్యాలీతో ఎంపీటీసీ నామినేషన్ వేసిన టీడీపీ అభ్యర్థి టీ ధనలక్ష్మి దాసరాపల్లి నుంచి యాదమరి ఎంపీడీవో కార్యాలయం వరకు టీడీపీ శ్రేణుల భారీ ఊరేగింపుయాదమరి మండలంలోని కీనాటం పల్లి సెగ్మెంట్ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఎంపీటీసీ అభ్యర్థిగా టీ ధనలక్ష్మి భారీ జనసందోహం నడుమ తన నామినేషన్‌ను దాఖలు చేశారు.దాసరపల్లి గ్రామం నుండి యాదమరి ఎంపీడీవో కార్యాలయంలోని నామినేషన్ కేంద్రం వరకు భారీ ఎత్తున జన సమీకరణతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి హేమగిరి చిట్టి, జిల్లా ప్రధాన కార్యదర్శి ధరణి ప్రకాష్, తెలుగుదేశం యూత్ అధ్యక్షులు గుణశేఖర్, నరేష్, వినాయక గౌండర్, పూర్ణ, త్యాగరాజు నాయుడు, అమర్నాథ్ నాయుడు తదితర ప్రముఖ నాయకులు పాల్గొని అభ్యర్థికి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో నామినేషన్ పర్వం పండుగ వాతావరణంలో సాగింది.

## ఇలా చేస్తే.. ఎలాంటి దంతాలు అయినా సరే..!

మన ముఖం అందంగా కనపడాలంటే దంతాలు తెల్లగా మెరుస్తూ ఉండాలి. ఒక చిన్న చిట్కా పాటిస్తే చాలు దంతాలు తెల్లగా మెరుస్తూ ఉంటాయి.కాస్త ఓపికగా చేస్తే మంచి ఫలితాన్ని పొందవచ్చు. చాలా తక్కువ ఖర్చులో చాలా సులభంగా పసుపు రంగులోకి మారిన దంతాలు ఆహారపు అలవాట్ల వల్ల దంతాలు పసుపుపచ్చగా మారతాయి. ఈ పసుపు పొరను తొలగించి, తిరిగి దంతాలను ముత్యాల్లా మెరిసిపోవాలంటే ఇంటి చిట్కాలను పాటిస్తే సరిపోతుంది. చాలా మంది పళ్ళు పసుపుగా మారగానే డాక్టర్ దగ్గరకు పరిగెట్టి ఖరీదైన ట్రీట్ మెంట్స్ తీసుకుంటూ ఉంటారు. అవి తాత్కాలికంగా మాత్రమే పనిచేస్తాయి.

## మైదా పిండి ఎక్కువగా తింటున్నారా..

ప్రస్తుత రోజుల్లో మైదాపిండి వాడకం విపరీతంగా పెరిగిపోయింది. మార్కెట్లో దొరికే చాలా రకాల ఆహార పదార్థాలలో మైదాపిండిని విపరీతంగా ఉపయోగిస్తున్నారు. బిస్కెట్లు, బ్రెడ్లు, పఫ్‌లు, రోల్స్, పిజ్జా, బర్గర్, మంచూరియా, సమోసా ఇలా ఏది చూసినా మైదాతోనే తయారు చేస్తుంటారు. గోధుమ పిండి కి బదులుగా మైదాపిండిని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.. ముఖ్యంగా హొటల్స్ రెస్టారెంట్లు ఉపయోగించే చపాతీ, పూరి లలో కూడా ఈ మైదాపిండిని ఉపయోగిస్తున్నారు. మైదాలో ఎలాంటి పోషకాలు ఉండవు. కేలరీలు ఎక్కువగా ఉంటాయి. గోధమ పిండిలో ఫైబర్, విటమిన్లు, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్, మాంగనీస్, సెలీనియం వంటి పోషకాలు ఉంటాయి. రిఫైన్ చేసిన పిండిలో ఈ పోషకాలు ఉండవు, ఫైబర్ కంటెంట్ కూడా సున్నా ఉంటుంది. మైదాతో తయారు చేసిన ఆహార పదార్థాలు ఎక్కువగా తింటే అనారోగ్య సమస్యలు తప్పవు. మరి మైదా పిండి ఎక్కువగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.. మైదాపిండి మిమ్మల్ని ఎక్కువ సేపు నిండుగా ఉంచదు. ఇది ఆకలిని ప్రేరేపిస్తుంది.

# చివరి రోజు భారీగా నామినేషన్లు.. మొత్తం 32 దాఖలు!

## సిద్దవటం మండలంలో ముగిసిన ఎంపీటీసీ నామినేషన్ల ప్రక్రియ

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్ఎన్ కృష్ణయ్య

సిద్దవటం, తెలుగు కే న్యూస్ అక్టోబర్ 23 సిద్దవటం మండలంలో ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల దాఖలు ప్రక్రియ శుక్రవారంతో ముగిసింది. మండలంలో మొత్తం 32 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్ఎన్ కృష్ణయ్య తెలిపారు. మొదటి రోజు నాలుగు, రెండో రోజు నాలుగు, చివరి రోజు అత్యధికంగా 24 నామినేషన్లు దాఖలైనట్లు వెల్లడించారు. మండలంలోని 11 ఎంపీటీసీ స్థానాలకు సంబంధించి సిద్దవటం జనరల్ మహిళ స్థానానికి రెండు, బొగ్గిడివారిపల్లి ఎస్సీ మహిళ స్థానానికి రెండు, జంగాలపల్లి ఎస్సీ జనరల్ స్థానానికి రెండు, మాచుపల్లి ఎస్సీ జనరల్ స్థానానికి నాలుగు, మాధవరం-1 జనరల్ మహిళ స్థానానికి రెండు, మాధవరం-2 బీసీ మహిళ స్థానానికి నాలుగు, పెద్దపల్లి బీసీ జనరల్ స్థానానికి నాలుగు, పొన్నవోలు ఓసీ జనరల్ స్థానానికి మూడు, టక్కోలు జనరల్ మహిళ స్థానానికి నాలుగు, ఉప్పరపల్లి ఓసీ జనరల్ స్థానానికి రెండు, వంతాటిపల్లి ఓసీ జనరల్ స్థానానికి మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఒంటిమిట్ట సీఐ వెంకటేశ్వర్లు, సిద్దవటం ఎస్సై హారిక ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వోలు ఫణి రాజకుమారి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఓపెన్ హౌస్ కార్యక్రమాలు

### శరత్ చంద్ర పవార్ ఎస్పి



తెలుగు కే న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ సూచనల మేరకు నల్లగొండ జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లు, పోలీస్ కార్యాలయాల్లో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు, పోలీస్ స్టేషన్లలో నిర్వహించే విధులు, నేరాల నియంత్రణ, నేర పరిశోధనలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, ప్రజల భద్రత కోసం పోలీసులు ఉపయోగించే పరికరాలు, వివిధ విభాగాల విధులపై అవగాహన కల్పించారు. పోలీస్ స్టేషన్లలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, బాధితులకు న్యాయం అందించేందుకు చేపట్టే చర్యలు, ప్రజలకు అందించే పోలీస్ సేవలు, పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డుల నిర్వహణ తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు స్పందించే విధానం, ప్రజల భద్రత కోసం చేపట్టే చర్యలు, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులతో వ్యవహరించే తీరు, ప్రజలు పోలీసులకు అందించాల్సిన సహకారం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖలోని ఐటీ సెల్, బాంబ్ డిస్పోజల్ టీం ( బీడీటీం), సైబర్ క్రైమ్, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్, జిల్లా నేర రికార్డుల విభాగం (బిసిఆర్ బి), స్పెషల్ బ్రాంచ్ ( ఎస్బి), డాగ్ స్క్వాడ్ విభాగాల పనితీరును విద్యార్థులకు వివరించారు. ఐటీ సెల్ ద్వారా పోలీస్ శాఖలో సమాచార సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, డిజిటల్ సేవలు, సీసీటీవీ కెమెరాల ప్రాధాన్యత, నేరాల గుర్తింపులో సాంకేతిక ఆధారాల పాత్రను తెలియజేశారు. బాంబ్ డిస్పోజల్ టీం ద్వారా పేలుడు పదార్థాలను గుర్తించడం, అనుమానాస్పద వస్తువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో పాటించాల్సిన భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్ విభాగం ద్వారా ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, ఓటీపీ మోసాలు, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాల గురించి వివరించారు. గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంకు వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు వెల్లడించవద్దని, సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.

ఫింగర్ ప్రింట్స్ విభాగం ద్వారా నేరస్థలాల్లో వేలిముద్రల సేకరణ, విశ్లేషణ, నేరస్థులను గుర్తించడంలో వాటి ప్రాధాన్యతను వివరించారు. కమ్యూనికేషన్ విభాగం ద్వారా వైర్‌లెస్ వ్యవస్థ, అత్యవసర సమయాల్లో పోలీస్ సిబ్బంది మధ్య సమాచార మార్పిడి, వివిధ విభాగాల సమన్వయం గురించి తెలియజేశారు. డీసీఆర్‌బీ విభాగం ద్వారా నేర గణాంకాల నిర్వహణ, నేరస్థుల వివరాల నమోదు, నేరాల విశ్లేషణ, నేర పరిశోధనలో రికార్డుల ప్రాముఖ్యతను వివరించారు. స్పెషల్ బ్రాంచ్ విభాగం ద్వారా శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా భద్రతకు సంబంధించిన సమాచార సేకరణ, పండుగలు, ముఖ్యమైన కార్యక్రమాల సమయంలో భద్రతా ఏర్పాట్లలో నిర్వహించే విధులను తెలియజేశారు. డాగ్ స్క్వాడ్ ద్వారా నేర పరిశోధనలో పోలీస్ జాగిలాల పాత్ర, నేరస్థలాల్లో ఆధారాల ఆధారంగా నిందితులను గుర్తించడం, పేలుడు పదార్థాలు, అనుమానాస్పద వస్తువులను గుర్తించడంలో శిక్షణ పొందిన జాగిలాల సేవలను వివరించారు. జాగిలాలకు ఇచ్చే ప్రత్యేక శిక్షణ, వాటి సామర్థ్యం, నేరాల ఛేదనలో వాటి ప్రాధాన్యతను ప్రదర్శన ద్వారా విద్యార్థులకు తెలియజేశారు.

పోలీస్ అమరవీరులు దేశం కోసం, ప్రజల రక్షణ కోసం చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. వారి సేవలు, త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, యువతలో దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, చట్టాల పట్ల గౌరవాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించడం ద్వారా విద్యార్థులకు పోలీసుల విధులపై అవగాహన పెంపొందడంతో పాటు పోలీస్--ప్రజల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. నేరాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్బీ సీఐ నాగరాజు, 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, 2 టౌన్ ఎస్.ఐ సైదా బాబు,ఆర్ఐ సంతోష్‌తో పాటు ఐటీ సెల్, బాంబ్ డిస్పోజల్ టీం, సైబర్ క్రైమ్, ఫింగర్ ప్రింట్స్, కమ్యూనికేషన్, డీసీఆర్‌బీ, స్పెషల్ బ్రాంచ్, డాగ్ స్క్వాడ్ విభాగాలకు చెందిన సంబంధిత అధికారులు,జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మరణించిన బాలమ్మ కుటుంబానికి

### కౌన్సిలర్ షరీఫా కాజా సాయం

జనగామ నియోజకవర్గం, తెలుగు.కే.న్యూస్, (అక్టోబర్23) చేర్యాల:- మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన 12వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ షరీఫా బేగం ఖాజా. చేర్యాలలో ఇటీవలే మరణించిన సూరంపల్లి బాలమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఖాజా వారి కుటుంబంలోని కుమారులను వారి ఇంటి వద్ద పరామర్శించి తన వంతు సహాయంగా 50 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది. పరామర్శించిన వారిలో చేర్యాల మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి ఖాజా మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పచ్చిమండ్ల వెంకటయ్య గౌడ్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుట్టి యాదగిరి. మాచర్ల వెంకన్న. శనిగారి బిక్షపతి. తదితరులు ఉన్నారు.



## విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ దసరా పురస్కారాలు.. కార్యక్రమంలో పాల్గొన్న కంజర్ల కృష్ణమూర్తి చారి..



హైదరాబాద్ తెలుగు కె న్యూస్ .. విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసీపి కిరణ్ కుమార్ , గౌరవాధ్యక్షులు ఇడికోజు వెంకటాచారి , ప్రెసిడెంట్ డాక్టర్ తుంపాల వెంకటేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ బంగారు తాతారావు వారి ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్ తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో దసరా పురస్కారాలు మహోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి సభా అధ్యక్షులు బ్రహ్మశ్రీ ఎడుకోజు వెంకటాచారి గౌరవ అతిథులు బ్రహ్మశ్రీ విశ్వనాథచారి బ్రహ్మశ్రీ మురుగన్ సెల్వం ఆధ్యాత్మిక గురువులు బ్రహ్మశ్రీశ్రీ వీర ధర్మచ వెంకటాద్రి స్వామి బ్రహ్మశ్రీ పరమ పూజ డాక్టర్ కృష్ణ చాముండేశ్వరి పాల్గొనడం జరిగింది దసరా పురస్కారాలలో భాగంగా వివిధ రంగాల్లో సత్తా చాటిన విశ్వబ్రాహ్మణులకు దసరా పురస్కారాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్చెరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా ఎంతో ఘనంగా నిర్వహించిన దసరా పురస్కారాలను నిర్వహించిన విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ మరియు కె ఎం కిరణ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేసి విశ్వ బ్రాహ్మణుల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న సేవ ఎంతో గొప్పదని ఆయన ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని మన జాతిని ముందుకు తీసుకువెళ్లాలని కోరుకున్నారు.

## రానున్న పది నెలలు తాగునీటి ఇబ్బందులు

### నీటి వృధా లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలి.

### బి.చంద్రశేఖర్ .కలెక్టర్



తెలుగు కే న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి. రానున్న పది నెలల పాటు గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి నీటి చుక్కను పొదుపుగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ సర్పంచులు, గ్రామ కార్యదర్శులతో కోరారు. గ్రామాల్లో పైపులైన్ లీకేజీలు ,ఇతరత్రా నీటి వృధా లేకుండా నివారించి నీటి వృధా లేని గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ కోరారు. శుక్రవారం దేవరకొండా లోని ఒక ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో "ఎల్‌నినో ప్రభావం- తీసుకోవలసిన చర్యలపై సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎల్ నినో వల్ల వాతావరణ మార్పుల ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో నీటి వనరులను కాపాడుకోవడం అత్యంత అవసరమన్నారు. గ్రామాల్లో చెరువులు, మిషన్ భగీరథ, బోర్లు, కాలువలు, వర్షపు నీటి ద్వారా లభించే నీటి నిల్వలపై ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని గ్రామాలలో అందుబాటులో ఉన్న నీటి వనరులు, నీటి నిల్వల వివరాలను గ్రామ కార్యదర్శులు తెలుసుకుని, వాటిని రానున్న నెలల్లో అవసరాలకు సరిపడా వినియోగించుకునేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. జూలై వరకు నీటి కొరత రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. నీటి సంరక్షణ చర్యలలో భాగంగా గ్రామాలలో పైపులైన్ లీకేజీలను అరికట్టాలని, ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సూచించారు. తాగునీరు, సాగునీటికి ఎంత అవసరమో అంతే వినియోగిస్తూ నీటి పొదుపు సూత్రాలను ప్రజలు పాటించేలా అవగాహన కల్పించాలన్నారు.

విద్యుత్తును కూడా పొదుపుగా వినియోగించి సంక్షోభాన్ని అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. రానున్న రోజుల్లో తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలైన సజ్జలు, జొన్నలు, మినుములు, కందులు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. సుమారు 30 మంది రైతులు ఒక సమూహంగా ఏర్పడి సమిష్టి వ్యవసాయం చేపట్టేలా ప్రోత్సహించాలని, పండించిన పంటలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో కూలీలకు పని కల్పించాలని, పశుసంపదను సంరక్షిస్తూ పశువులకు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, గ్రామాలలో ఉపాధి పనులను విస్తృతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్ల కొరత ఉన్నచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, ఎంపీడీవోలు పర్యవేక్షణ బాధ్యత తీసుకోవాలని చెప్పారు. చేపట్టిన పనులకు కొలతల పుస్తకాల ప్రకారం బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రజలకు అవసరమైన రేషన్ సౌకర్యాలు అందుబాటులో ఉండేలా కొత్త పంచాయతీల్లో రేషన్ షాపుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలలకు సంబంధించిన పెండింగ్ బిల్లుల పరిష్కారానికి కూడా చర్యలు చేపడతామని చెప్పారు. ఎల్‌నినో ప్రభావాన్ని ప్రకృతి వైపరీత్యంగా భావించి, సమష్టి కృషితో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ సర్పంచులతో కలిసి క్రింద కూర్చుని వారి సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎల్‌నినో ప్రభావం నివారణ, నీటి పొదుపుపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్తి యాన్ మావి,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, ట్రైనీ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్ , పశు సంవర్ధక శాఖ అధికారి జివి రమేష్, డిపిఓ తరుణ్ చక్రవర్తి, ఇంచార్జ్ఎంపీడీవో పార్వతి, అధికారులు, సర్పంచులు, సెక్రటరీలు పాల్గొన్నారు .

## ప్రజా వ్యతిరేకసర్ ప్రక్రియను బేషరతుగా రద్దు చేయాలి, మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య గారికి వినతి పత్రం అందజేత,



మంచిర్యాల జిల్లా అక్టోబర్ 23 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. కొండు బానేష్, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి, లాల్ కుమార్ ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు, కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను తన పదవి నుండి తొలగించాలని, అక్రమంగా తొలగించిన అర్హుల ఓట్లను తిరిగి ఓటరు జాబితాలో చేర్చాలని, కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న తప్పుడు, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించిన వాళ్లను, ముస్లిం, క్రిస్టియన్, మైనారిటీకి చెందిన అర్హులైన వాళ్ళ ఓట్లను అక్రమంగా తొలగించే కుట్రలకు పాల్పడుతుందని, ఇందులో భాగంగానే ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ద్వారా అర్హులైన ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగించడానికి పూనుకున్నదని, రాజ్యాంగానికి లోబడి, స్వాతంత్రంగా ఉండాల్సిన ప్రస్తుత ఎన్నికల కమిషనర్ బిజెపి కి కార్యకర్తగా, నాయకునిగా వ్యవహరిస్తున్న తీరు చాలా సరైనది కాదని, ఒకప్పుడు గ్రామీణ, పట్టణ పరిసర ప్రాంతాలలో ప్రజలను ఓటు విషయంలో ఎడ్యుకేట్ చేస్తూ ఓటర్ నమోదు చేయించిన పరిస్థితి నుండి బిజెపి అధికారంలోకి వచ్చాక అర్హులైన ఓట్లను, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారనే దుర్మార్గమైన చర్యకు పూనుకుంటుందని, ఇప్పటికే 20 కోట్లకు పైగానే అర్హులైన వాళ్ల ఓట్లను ఓటరు జాబితా నుండి తొలగించారని దీనంతటికీ కారణం ఒక ఉన్నతమైన రాజ్యాంగ పదవిలో ఉన్న ఎన్నికల కమిషనర్ ఈ విధంగా ప్రభుత్వంకు ఏజెంటుగా, కీలుబొమ్మగా మారి ఏది చెబితే, ఎవరి ఓట్లు తీసేయమంటే కోట్లల్లో అర్హులైన ఓటర్లను తొలగించడం ఎంత అన్యాయమని, అందుకే ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ప్రజా ద్రోహి ఇతన్ని తక్షణమే పదవి నుండి తొలగించాలని, సర్ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని, తొలగించిన ఓటర్లను ఎలాంటి షరతులు విధించకుండా ఓటర్ జాబితాలో చేర్చాలని, సంయుక్త కిషన్ మోర్చా ( ఎస్ కే యం ) రైతు సంఘాలు, కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది,

కార్యక్రమంలో
బోడెంకి చందు,
ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి,
గోగర్ల శంకర్,
ఏ ఐ కే కే ఎస్ జిల్లా కార్యదర్శి,
ప్రకాష్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు,
ఇందారపు రాజేష్,
ఏ ఐ కె ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి,
దొండ ప్రభాకర్,
ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు,
మహేష్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి,
రాములు( రజక్ ) జిల్లా కార్యదర్శి, ప్రేమ్ కుమార్ జిల్లా కమిటీ సభ్యులు,
వేల్పుల శంకర్ ఏ ఐ కేకే ఎస్ జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ అన్న జన్మదినం పురస్కరించుకొని సుల్తానాబాద్ లో

### ఘనంగా అన్నదాన కార్యక్రమం



పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 23 తెలుగు కే న్యూస్ ప్రతినిధి గంగాధరి రాజయ్య. పాన్ ఇండియా స్టార్, యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ అన్న జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగ కేంద్రంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రభాస్ అభిమానులు లిచాతల శివ మరియు పూసల రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేంద్రంలోని చిన్నారులకు, వృద్ధులకు కడుపు నిండా భోజనం పెట్టి, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రభాస్ అన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చాతల శివ మాట్లాడుతూ..."ప్రభాస్ అన్న కేవలం సినిమా హీరో మాత్రమే కాదు, మానవత్వం ఉన్న గొప్ప వ్యక్తి. ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ఆయన స్ఫూర్తితోనే మేము ప్రతి సంవత్సరం ఆయన పుట్టినరోజున ఇలా అన్నదానం చేస్తున్నాం. ప్రభాస్ అన్న ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలి, "డార్లింగ్ ప్రభాస్ అన్న అంటే మాకు దేవుడితో సమానం. ఆయన నటన, వినయం మాకు ఎంతో ఇష్టం. ఆయన పుట్టినరోజును సేవా కార్యక్రమంతో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. రాబోయే సినిమాలతో ప్రభాస్ అన్న ప్రపంచాన్ని ఏలాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం" అని అన్నారు.యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ...ప్రభాస్ అంటే మాకు కేవలం హీరో కాదు, ఒక ఎమోషన్. బాహుబలిగా తెలుగు జాతి గర్వాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి. ఎంత ఎత్తు ఎదిగినా ఒదిగి ఉండే గొప్ప మనస్తత్వం ఆయనది. ఎలాంటి గర్వం లేకుండా అందరితో కలివిడిగా ఉండే మా అన్నయ్యను చూసి మేము నేర్చుకోవాల్సింది చాలా ఉంది.ఆయన సినిమాల కోసం మేము సంవత్సరాలు ఎదురుచూస్తాం. ఆయన ఒక్క సినిమా కోసం తన శరీరాన్ని, తన సంవత్సరాల కష్టాన్ని పెట్టే నిబద్ధతకు మేము ఫ్యాన్స్ అయ్యాం. రాబోయే సినిమాలతో ప్రభాస్ అన్న ప్రపంచ సినిమాను శాసించాలని, ఆయన ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో చాతల శివ మండలాధ్యక్షులు గర్వందుల సతీష్ ఉపాధ్యక్షులు పూసాల రాకేష్ ప్రధాన కార్యదర్శి కాని గంటి శ్రీకాంత్ కోశాధికారి మరియు ఎలిగాడు మండల అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు

## జనగణనపై జిల్లా, డివిజనల్ స్థాయి అధికారులకు రెండో రోజు శిక్షణా తరగతులు నిర్వహణ.

### శ్రీనివాస్ నాయక్. ముఖ్య ప్రణాళిక అధికారి

తెలుగు కే న్యూస్ నల్గొండ జిల్లా ప్రతినిధి జనగణన నిర్వహణకు సంబంధించి జిల్లా, డివిజనల్ స్థాయి అధికారులు, చార్జ్ ఆఫీసర్లు, అదనపు చార్జ్ ఆఫీసర్లకు శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెండో రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు.ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో తహసీల్దార్లు (చార్జ్ ఆఫీసర్లు), ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు (అదనపు చార్జ్ ఆఫీసర్లు)తో పాటు జిల్లా, డివిజనల్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అధికారులకు అవసరమైన అవగాహన కల్పించడం, విధివిధానాలపై శిక్షణ అందించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

